60th Year of Publication పత్రోత్సవ సంవత్సరం

జమీందారు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటం: 60 సంచిక: 80
19-5-1989
నెల్లూరు
శుక్రవారం
12పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామనాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

జిల్లా తెలుగుదేశం అధ్యక్షుని ఇంటివద్ద ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తల హత్య!

ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి

గూడూరు పట్టణంలోని చెన్నూరు గ్రామంలో 17 తేది రాత్రి రెండు నిండు ప్రాణాలు గ్రామకక్షలకు ఆహుతై పోయాయి. మొదటినుంచి స్పర్ధలకు, హింసాత్మక రాజకీయాలకు పెట్టింది పేరైన చెన్నూరు మరొకసారి రక్తసిక్తంగా మారింది; రక్తపంకిలమైపోయింది!

17 తేది రాత్రి 10 గంటలసమయంలో జరిగింది దాడులు. జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు, చెన్నూరు గ్రామంలోని 8వ వర్డు నాయకుడు, సింగిల్‌విండో సొసైటీ అధ్యక్షుడు శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఇంటిముంగిట జరిగిన ఈ మారణ హోమంలో ఇద్దరు హతులు కావడంతో పాటు, వీరుగురికి తీవ్రమైన గాయాలైనాయి. చనిపోయినవారిద్దరు- కానా వెంకటేశ్వర్లు (20), పంది వెంకటశేషయ్య (24)- కాంగ్రెస్ వాదులు; మొన్నటి పంచాయతీ ఎన్నికలలో ఓడిపోయిన సర్పంచ్ శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి అనుచరులు.

మాజీ జి.ప్ర.ప. ఛేర్మేన్ ఎల్లసిరి-గూడూరు మండల ప్రెసిడెంటు అరెస్ట్

ఈ హత్యలకు సంబంధించి వాస్తవ సమాచారం తెలియడంలేదు. ఎవరికితోచిన పద్ధతిలో వారు, ఎవరికి అనుకూలమైన పద్ధతిలో వారు సంఘటనను వర్ణిస్తున్నారు. హతులకుచెందినవారు చెప్తున్న సమాచారంబట్టి యల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఇటీవల పదవినుంచి తొలగించడం, అప్పటినుంచి గ్రామంలో కక్షలు రగుల్కొంటున్నాయి; ఉద్రిక్త వాతావరణం నెలకొని వుంది. కాంగ్రెస్‌వాదులు యల్లసిరిపై కక్ష వహించి వేటకు. దీనిపై చాకిరిపోదగ్గర రెండుమూడురోజులక్రితం ఇరువర్గాలకు స్వల్పఘర్షణజరిగింది.

17 తేది రాత్రి 10 గంటల సమయంలో కానా వెంకటేశ్వర్లు, మరొక నలుగురు కలిసి తమవర్గం నాయకుడు పి. శ్రీనివాసులురెడ్డి ఇంటివైపు వెళ్తున్నప్పుడు, వారిలో యల్లసిరి ఇంటిదగ్గర వీరిని అటకాయించారట. నలుగురూ కేకలతో పట్టుకుని యల్లసిరి ఇంటి వరండాలోకి రాక్కుని పోయి వెంకటేశ్వర్లును కత్తితో పొడిచారట. తక్కినవారిని గొడ్డళ్ళతో నరకారట. ఈ ఘర్షణలో సెల్వరాజ్ అనేయువకుడు తప్పించుకుని పారిపోయి పి. శ్రీనివాసులురెడ్డికి విషయం చెప్పారట. ఆయన ఇంటి దగ్గర ఆ సమయంలోవున్న మరొక వ్యక్తిని వేశారట. దీనిపై చాకిరిపోదగ్గర రెండుమూడురోజులక్రితం ఇరువర్గాలకు స్వల్పఘర్షణజరిగింది.

17 తేది రాత్రి 10 గంటల సమయంలో కానా వెంకటేశ్వర్లు, మరొక నలుగురు కలిసి తమవర్గం నాయకుడు పి. శ్రీనివాసులురెడ్డి ఇంటివైపు వెళ్తున్నప్పుడు, వారిలో యల్లసిరి ఇంటిదగ్గర వీరిని అటకాయించారట. నలుగురూ కేకలతో పట్టుకుని యల్లసిరి ఇంటి వరండాలోకి రాక్కుని పోయి వెంకటేశ్వర్లును కత్తితో పొడిచారట. తక్కినవారిని గొడ్డళ్ళతో నరకారట. ఈ ఘర్షణలో సెల్వరాజ్ అనేయువకుడు తప్పించుకుని పారిపోయి పి. శ్రీనివాసులురెడ్డికి విషయం చెప్పారట. ఆయన ఇంటి దగ్గర ఆ సమయంలోవున్న మరొక వ్యక్తిని కూడా వెంటనే పడుగెత్తుకుపోయి తమవారిని కాపాడుతోయేసరికి వారినికూడా కత్తులతో పొడిచారట. ఈ రెండవ ఘర్షణలో పంది వెంకటశేషయ్య చనిపోయాడట. అయితే ఆరవ్యక్తి యిక్కడ సంగతి మడునటి రోజు వేకువజామునగాని తెలియలేదు. కనుచూపు, యల్లసిరి ఇంటిదగ్గరున్న ఒకగడ్డివామి ప్రక్కన వుండడట.

యల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఒక పత్రికా విలేకరిని మారణాయుధాలతో తరుమగా, కాంగ్రెస్‌గ్రూపు నాయకులైన శ్రీ చదలవాడ వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు.

– కాలమ 7 వ పేజీలో

VIDYA BHARATHI

విద్యాభారతి

ఉమెన్స్ కాలేజి

బారకాసుసెంటర్ - నెల్లూరు.
నెల్లూరు పట్టణములో బాలికల సౌకర్యార్థం ప్రత్యేకముగా ఏర్పాటుచేయబడిన
ఉమెన్స్ కాలేజి. (హాస్టలు వసతి కలదు) ఫోన్ : 5580

రెసిడెన్షియల్ కాలేజి

(బాలురకు మాత్రమే)
సుదర్శనమహల్, -మూలాపేట, నెల్లూరు-3.
హాస్టలువసతి కలదు. ఫోన్ : 7426

జూనియర్ ఇంటర్‌లో ప్రవేశమునకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో (M.P.C., Bi.Pc గ్రూపులు)

అడ్మిషన్ టెస్ట్ పరీక్షతేది 22-5-89 సమయం 9-30 గంటల నుండి

పరీక్షకేంద్రములు:- నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, కలువాయి, మహమ్మదాపురం, ఆత్మకూరు, దుత్తలూరు, అల్లూరు.

-: మెరిట్‌స్కాలర్‌షిప్పులు :-

10 వ తరగతిలో 500 కు పైగా మార్కులు వచ్చిన వారికి మరియు మా అడ్మిషన్ టెస్ట్‌లో మొదటి 5 ర్యాంకులు వచ్చిన వారికి మెరిట్ స్కాలర్‌షిప్పులు (హాస్టలులో చేరువారికి రూ 2000/-లు, దే స్కాలర్సుకు 1000/-లు వంతున) ఇవ్వబడును.

గమనిక:- 1) పరీక్షకాయితాలోపురాడు మూయుగా అక్షయించేయనవసరంలేదు. 2) పరీక్షకేంద్రమువద్ద అభ్యర్థులు తమ పోటో ఇవ్వవలెను. 3) పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో గణితము (లేదా బయాలజీ 60 మార్కులకు, ఫిజిక్స్ 30 మార్కులకు, కెమిస్ట్రీ 20 మార్కులకు నిర్వహించబడును. 4) దే స్కాలర్సుకుమాత్రం ప్రవేశముకలదు.

మా ప్రత్యేకత:- మొదటి నుండి ప్రతిపాఠము వల్లిక్ పరీక్షకు మరియు EAMCET కి అనుగుణంగా తోడించి ఆ ప్రకారము టెస్టులు నిర్వహిస్తూ శిక్షణ ఇవ్వబడును.

ఈ సం॥ 10 వ తరగతి పరీక్షలలో మా హాస్టలు విద్యార్థులు 100% ఫస్ట్‌క్లాసులు సాధించినారు.

మా పబ్లిక్ స్కూలునందు, 6 నుండి 10 వ తరగతి వరకు తెలుగుమీడియం సెక్షనులుకూడా ప్రారంభించినాము.

ఆర్.ఎస్. వల్లపెరుమాళ్ళు
డైరెక్టరు.

టి.వి. రావు B.E,A.M.I.M.A.
డైరెక్టర్.

పినాకిని తీరం

విజయవాడ బేఖ

పీసీసీ అధ్యక్షురుగా శ్రీ జనార్దనరెడ్డి తొలగింపు విషయమై తాను "ఇండియా ఎక్స్‌ప్రెస్"లో వ్రాసిన ఒకలేఖ కడిగుమ్ము వంటిస్తూ, ఈ విషయంలో ఇమిడి మధ్య అభిప్రాయ సామ్యత వున్నట్లు విజయవాడనుండి శ్రీ ఎం. ఎల్. కాంతారావు వ్రాస్తున్నాడు. ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో కాంతారావుగారి లేఖలోని రెండు పేరాలను మాత్రం దిగువ ఇస్తున్నాను.

''గొవ్వనాయకులుగా రెలాసుజి అయ్యే కొందరికి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వున్నప్పుడు జనార్దనరెడ్డి పార్టీని వదలి పెట్టి పోలేదు; స్వంత పార్టీ పెట్టుకోలేదు; తన పార్టీ నాయకత్వాన్ని ఎన్నడూ పీఠంగా తూలనాడలేదు; తర్వాత ఆదే నాయకత్వాన్ని, ఆదే పార్టీని ఆహ్వాయక వఱకటోస్తూ ఆలింగనం చేసుకోలేదు. ఏవంటా ఇవన్నీ జనార్దనరెడ్డి ప్రత్యేక కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగడానికి అనర్హతలయ్యాయేమో!

''ఇక్కడ వ్యక్తిగా జనార్దనరెడ్డి ముఖ్యంకాదు. కాంగ్రెస్‌కు ఆధ్యక్షం వహించే కవటభక్తులైన ముఖస్తుతిగాళ్ళు పరమమొరటుగా, అత్యంత అనాగరికంగా, అతిక్రూరంగా ప్రవర్తించినకీడు ముఖ్యం. ఒక రాష్ట్రస్థాయి పార్టీ అధినేతను, పదవీకాలం ముగియకమునుపే నిస్సంకోచంగా పీకిపారేయడంవల్ల పార్టీకి అంతర్గతంగాను, ఇతరంగాను కలిగేనష్టం పీపటన్నదే ఆందోళన, ఆవేదన కల్గించే విషయం.''

కాంతారావుగాడు వ్రాసినట్లు మాటల రేదమేగాని, జనార్దనరెడ్డి తొంగింపులో ఆయన అభిప్రాయాలు మా అభిప్రాయాలు ఒకటిగానే వున్నాయి. మేమేకాదు. రాజకీయ పరిజ్ఞానమున్న ప్రతిఒక్కరి స్పందన ఇదే. జనార్దనరెడ్డిని తొలగించి రెన్నారెడ్డిని ప్రతిష్ఠించడంలో సామాన్యుడు కూడా ముక్కుమీద వ్రేలేనుకోవడమేకాదు; ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ అభిమానవర్గాన్ని నిందిసి ఆడుగుతున్నారు. ''ఇప్పుడు జనార్దనరెడ్డిని తొలగించవలసిన ఆవసరం ఏమికలిగింది?'' ఈసూటిప్రశ్నకు కాంగ్రెస్‌వాయకర్తలు సమాధానం చెప్పాలని వారడుగుతున్నాడు. దానికి సరైన సమాధానం వచ్చేవరకు తమలో పోటుపెనుకున్న ఆశాంతి, అసహనం, ఆగ్రహం, ఆక్రోశం వల్లారవని వారంటున్నారు.

నా అభిప్రాయంలో ఇట్లూ అనిగే కాంగ్రెస్‌వాయులు పిచ్చివాళ్ళు క్రింద లెక్క. కాంగ్రెస్ ఆగ్రనాయకత్వానికి - కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య పూర్వపు చనంత పెద్ద అగాధం ఏర్పడిపోయింది. ఇట్లూస్థాయిలో జరగవలసిన స్వల్పకార్యాయ రాష్ట్రస్థాయిలో; రాష్ట్రస్థాయి లో జరగవలసిన పనులు ఢిల్లీలో జరిగే దౌర్భాగ్యస్థితి ఏర్పడింది. ప్రజాబల-వరిపాలన పంచాయితీ స్థాయినుండి జరగాలని రాజ్యాంగసవరణ తెస్తున్న ప్రధాని రాజీవ్ గాంధీ తనపార్టీ వ్యవహారాలకు సంబంధించి విశేషాధికారాలను రద్దుచేసి, అధికారాన్నంతా తనచేతిలో కేంద్రీకృతం చేసుకుంటున్నారు. ఆశాంలో వివరం చేస్తున్నారు. రాజీవ్‌గాంధీ పరాక్షకు లేదు కుంది. కాంగ్రెస్ నాయకత్వం కార్యకర్తలతో, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని కోల్పోయింది. ఇటువంటి దురవ్యవకర, దురహంకార పూరితపరిస్థితుల్లో జనార్దనరెడ్డిని తొలగించవలసిన కారణమేమిటి అని ప్రశ్నిస్తే ఎవరుజవాబుచెప్తారు; అవిధంగా ప్రశ్నించి తమ అనిచేతాన్ని ప్రశ్నించుకునేందే, కాంగ్రెస్‌ను దాని మూలానికి దాన్ని వదలి, నోడుమూసుకొని ఇంట్లో కూర్చోవడం గౌరవప్రదంకాదా అని కొందరి అభిప్రాయం!

అమోమయం,

అగమ్యగోచరం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ జనార్దనరెడ్డి తొంగింపు జిల్లాలోని కాంగ్రెస్ వాదులను అయోమయంలను చేసింది; అగమ్యగోచరంలను గావించింది. కాంగ్రెస్ వాదులనేకాదు, జనార్దనరెడ్డితో సంబంధంలేనివారిని, అయవంలే సద్భావం లేనివారిని, కాంగ్రెస్ వ్యతిరేకులను సైతం మనస్తాపానికి గురిచేసింది. కాంగ్రెస్‌కు సంబంధించి ఎంతో వుత్సాహవంతమైన, ఆశాపూరితమైన వాతావరణం వెంటనే పుట్టింది. అతిశయోక్తి అనిపించవద్దు గాని, ఈసారి తెలుగుదేశానికి జిల్లా లో ఎక్కువస్థానాలొ వస్తుంది అని సంబరాలంత వంటిని వాతావరణం కొట్టవచ్చినట్లు కన పడుతుండేది. అటువంటిది ఆకస్మాత్తుగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల్లో జరిగిన మార్పువల్ల కాంగ్రెస్‌కు ఒక్కసీటైనా వస్తుందా అని భయపడవలసిన పరిస్థితి ఏర్పడింది. వాస్తవంగా అంతగా తారుమారైంది పరిస్థితి!

జనార్దనరెడ్డి అభిమానులనేవారు చిక్కుతోని స్థితిలో పడిపోయారు; ఒక్కసారి ధారిని భగ్నం అవపాందిందా అని పించింది. జరిగినదానికి తమ అసమ్మతిని, నిరసనను తెలియజేయడం ఎట్లాఅని సంది గ్ధంలోపడి కొట్టుమిట్టాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడుగా జనార్దనరెడ్డిని తీసివేయడం ఒకెత్తైతే; నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాదాసు గంగాధరంగార్లను వున్న ఠ స్థానం కల్పించడం పుండుమీద కారం చల్లినట్లుగా వారు భగ్గున మండి పోతున్నారు. దాసులకు అవమానం, ద్రోహంతు అపకారమా అని గుండెలు బాదుకొంటున్నారు. నీతి నియమం లేని ఇటువంటి పార్టీలో వుండేదానికంటే, రాజీనామా యిచ్చి బయట పడడం మనళ్ళాంతి అని అభిప్రాయపడుతున్నారు. తిరుగుబాటు చేయాలనేవాడు, నిరసన వ్యాఖ్యలు రగుల్గొల్పాలనేవారూ వున్నారు. అవ్యక్తమైన ఆవేదనతో ఏదేదో చేయాలని ఆలోచించేవాడున్నారు. పీసీసీమాజీ కాంగ్రెస్ కార్యకర్తల్లో అంతటి అలజడిని, ఆందోళనను, ఆక్రోసను, తెగింపు ధోరణిని కల్గించిందన్నమాట. తాత్కాలికోద్రేకాలు, ఆవేశాలు వుపశమిస్తున్నాయి; కాస్త పర్శాంత చిత్తం ఏర్పడింది; సదసద్వివేకత కలుగుతున్నది. భవిష్యత్తునుగూర్చి, తమ భవిష్యత్ వైఖరినిగూర్చి నెమ్మదిగా తిన్నగా ఆలోచిస్తున్నారు. పార్టీనుండి బయటకు పోవాలనే తలంపు తెలివిలక్కువతో కూడినదనే దృఢాభిప్రాయానికి అంచరూ వస్తున్నట్లున్నారు. వీరని అన్యాయానికి, అవమానానికి గురియైన జనార్దనరెడ్డే అందా దిగమ్రింగి నిబ్బరంగా, రెండవ ఆలోచనకు తావివ్వకుండా హుందాగా వున్నప్పుడు,ఆయన అనుయాయులుగాని, అభిమానులుగాని మరొక మార్గం ఎన్నుకోలేరుగదా!

ఇట్లూలోని కాంగ్రెస్ కార్యకర్తలు జనార్దనరెడ్డి తొంగింపడానికంటే కాసి స్తున్న, వేదిస్తున్న, కరుపులో కలిదిరుతున్న సమస్య - వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గంగాధరంగార్లను కాంగ్రెస్‌కాదుగా వెళ్ళిన పెట్టుకోవడమే దుర్గతి కలగడం! నెల్లూరుకు పైదరాబాదు దూరం; రిట్లి అంతకంటేదూరం. నాదుగు పార్లు రాజకీయ అవకాశాలు మార్చుకొన్నారెడ్డి, నిర్ణితాభిప్రాయం సుదృఢ వైఖరిలేని రాజీపడ్డాంధీలకంటే విశ్వాస పడేది, కలబడేది స్థానికంగావున్న శ్రీనివాసులురెడ్డి, గంగాధరం, వారి తెలుగు సేనే! ఇట్లూలో మంత్రుల ప్రభావపత్తు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించింది శ్రీనివాసులురెడ్డి; కాంగ్రెస్‌ను పరాజితంచేసి ఉ. ప్ర. ను తెలుగుదేశానికి అప్పజెప్పినవారు శ్రీనివాసులురెడ్డి; సహకార ఎన్నికలలో కాంగ్రెస్‌ను శంకరగిరి మాన్యాలు పట్టించినవారు శ్రీనివాసులురెడ్డి. తెలుగుదేశం ప్రభుత్వ రెవిన్యూమంత్రిగా అధికారాన్ని ఎంత ఎక్కువగా దుర్వినియోగం చేయడానికి వీలుందో, కాంగ్రెసను తుస్థానిపరంచేయడానికి అంతగా దుర్వినియోగవరచినశక్తి శ్రీనివాసులురెడ్డి. కాంగ్రెస్ కోణనుండి చూసినవుడు ఆతను ద్రోహి, పాపి. కష్టకాలంలో వస్తాయ ఓర్పి సంస్థను కనిపెట్టుకొని వుండిన కాంగ్రెస్‌వాదులు, కాంగ్రెస్ ద్రోహంను నాయకులుగా గౌరవించండంటే, పూజించండే అది సాధ్యమా! రాజీనామా కార్యకర్తలు సమాధానపరచలేదు; రాజీనామాలేదు.

కాంగ్రెస్‌ను అభిమానించే కొందరు శ్రీనివాసులురెడ్డి విషయంలో మెతకవైఖరి వహించిస్తూ, గంగాధరం నియామకాన్ని ఆక్షేపిస్తున్నారు. ఇది విద్వేషమైన వైఖరి. నియ్య గంగాధరయ్యలు వేరువేరు అనుకోవడం పొరపాటు. వారిని వేరు చేయడం గాని, వేరుగా చూడడంగాని వెర్రితనం. నియ్యకు గంగాధరం నమ్మినబంటు; తెలుగుదేశం నుండి బహిష్కృతుడు కాకముందు శ్రీనివాసులురెడ్డి తన ధర్మపత్నిని తోడి ఎమ్మెల్యేగను కలసుకున్న విషయం పాఠకులకు జ్ఞాపకం వుండింది. ఆ అనాదారణమైన మార్గాన్ని శ్రీనివాసులురెడ్డి ఎందుకు అనుసరించాడుఁ కేవలం అన్న చంద్రశేఖరరెడ్డిని పార్టీలో పునఃప్రవేశం కల్గించడానికేకాదు; గంగాధరాన్ని పార్టీనుండి గెంటవర్దని ప్రాధేయపడడానికేనని వల్ల్నాన్ని విస్మరించరాదు. అంతేకాదు; ఇవ్వుడేకాదు శ్రీనివాసులురెడ్డి గౌరవార్థమువైనే, గంగాధరం అర్థమవుతుంది; అన్ని సమయాల్లో, అన్ని విషయాల్లో శ్రీనివాసులురెడ్డికి అత్యంత అంతరంగికుడుగా వ్యవహరించిన వ్యక్తి గంగాధరం, ఆ ఉపవంటి గంగాధరంను శ్రీనివాసులురెడ్డినుండి వేరుచేసి చూడడం ఎంతవరకు విజేయమో ఊహించండి! అదేకాదు; కాంగ్రెసుకు అనుకూలమైన, ప్రతికూలమైన జిల్లాలో గంగాధరం ప్రభావంతుడ్కువ. ఆయన వల్ల కాంగ్రెసుకు కొత్తబలమూరాదు, వున్న బలమూతరగదు. జిల్లాలో అయనకుపయోగపడుతుండేగదా పెరగడానికి తరగడానికి! శ్రీనివాసులురెడ్డివిషయంఆట్లారాదు;కాంగ్రెసుకు మారుసార్లు వెన్నుపోటుపొడిచి, తీరనిఅపకారంజేసినపెద్దమనిషి. అయన్ను మళ్ళీం కాంగ్రెసులోకిగా సర్దుకొని, గంగాధరాన్ని వేడుగా చూడమనేది లేని పోని ఆపోహంకు ఆస్కారం కల్గిస్తుంది. ఆ ఉద్దరివిషయంలో భిన్నవైఖరులలో నైనావుంటే, వాటికి స్పష్టికరణ చెప్పవలసుంది.

శ్రీనివాసులురెడ్డి మరలా పాత ఆర్భాయన్ని ప్రారంభించాడు; పాతరిట్టాంను పారబడుతున్నాడట. పీసీసీ అధ్యక్ష మార్పులో జనార్దనరెడ్డి వ్యతిరేకులకు శ్రీనివాసులురెడ్డి ఒక శిఖండిగా వుపయోగపడ్డారు. అందేమిళ్ళీ పాత విధ్వంస కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడన్నమాట. జిల్లాలో కాంగ్రెస్‌వాదులపధ్య అభిప్రాయ భేదాలుంచవచ్చుగాని, రెండువర్గాలుగా చీలి పీరివిడవడిన సారూప్యం ఇదీవలలేదు. శ్రీనివాసులురెడ్డి చేరుకుంటే ఇక జిల్లాలో కాంగ్రెస్ బ్రతుకు బజారులోనే వుంటుంది. ఆసూయాద్వేషాలు,కక్ష ప్రతీకారత్వాదిగల శ్రీనివాసులురెడ్డికి కాంగ్రెస్‌లో స్థానం కల్పించడంవల్ల ఆది బంధపడుతుందో, దిగబడుతుందో పాఠకులు నిర్ణయానికే వదలుతున్నాను.

ఏమైనా శ్రీనివాసులురెడ్డి - గంగాధరం గార్లను కాంగ్రెసీ వాదులుగా కార్యకర్తలు గుర్తించడుఁ గౌరవించడుఁ అనుసరించడు! జిల్లాలో కాంగ్రెస్ పరువానికి పీసీసీ మార్పు, పీరి ప్రవేశం జరిగివల్లుంది!

ఇది మా ఛాలెంజ్! మీరీ ధరలో ఇంత మంచి జనరేటర్ కొనలేరు!!



SHRIRAM HONDA
PORTABLE GENSETS

మోడల్	అసలు ధర	ప్రత్యేక ధర
EM 650	రూ [redacted] 9000	రూ [redacted] 8300
EBK2000	రూ [redacted] 16400	రూ [redacted] 15500

900 రూ. వరకు తగ్గింపు చేసుకోండి.

డీలర్లు:
బాబు ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు. ఫోన్: 4212

7 YEARS GUARANTEE
padmini
FAN

Authorised Dealers:
SAINATHAN & CO.,
TRUNK ROAD - NELLORE
Phone: 5078.

జమీన్‌రైతు

విచిత్ర పరిస్థితి

దేశంలో పాలక ప్రతిపక్షాల పరిస్థితి విచిత్రంగానే వుంది. ఈరోజు ఒకరికి పైచేయిగా కనబడితే రేపు ఇంకొకరికి అధికృత అనిపిస్తున్నది. ప్రజాభిప్రాయాన్నిబట్టో, ఓట్లనుబట్టో చెప్పవ్ము మాట కాదిది, ఖరీదవల్లూకోవడంలో, ఖరారుపరిచడంలో పాలక ప్రతిపక్షాలు ఒకదానికొకటి తీసిపోవడంలేదు.

పాలకపక్షంలోని లోటుపాట్లను గోరంతలు కొండంతలుగా చేయడం ప్రతిపక్షాల ఏకసూత్రప్రజాళిక. అయితదానికి కాసిదానికి ప్రభుత్వాన్ని దుయ్యబట్టడం, దుమ్మెత్తిపోయడం, తెగిపడాకాలాగడం, వ్యతిరేక ప్రచారాన్ని రాజకీయాస్త్రంగా గావించడంతప్ప నిర్మాణాత్మక వైఖరి, విధానం మచ్చుకోలంలోని ప్రతిపక్షాలు లేకుండానే పోయింది. ఏవిధంగానైనా కాంగ్రెస్‌ను ఓడించడం, రాజీవ్‌ను దించడం తప్ప ప్రతిపక్షాలు వేరొక కార్యక్రమంలేదు. హోసీ ప్రతిపక్షాలన్నీ కలసి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా సమైక్యంగా బలంగా ఒక పార్టీగా నిలబడగలుగుతున్నాయా అంటే ఆదీలేదు. కాంగ్రెస్‌ను ఓడించడం, రాజీవ్‌ను దించడంలోతప్ప మరేవిషయంలోను వీరిలో ఏకీభావం లేదు. సిద్ధాంతాలు, విధానాలలోనేకాదు, వ్యక్తిగతంగాకూడా వీరిమధ్య సయోధ్యలేదు. అందువల్లనే బోఫోర్సు 'కుంభకోణం' మొదలు నిన్న మొన్నటి లోక్‌సభ స్పీకరు ఎక్కుర్ వ్యవహారంవరకు కాంగ్రెస్‌మీద, రాజీవ్‌గాంధీమీద రాళ్ళురువ్వడానికి, అధికారపార్టీకి- దాని నాయకులకు పూపిరిసలుపనివిధంగా పూచుర పెట్టుటకు ఆనేకమైన అనకాళాయ చర్చాయి. ప్రతిపక్షాలకు ప్రతికల తోడ్పాటు సంపూర్ణంగా లభించింది. అయినా ప్రతిపక్షాలు ఏమాత్రం బలాన్ని పుంజుకోలేదు; భాగస్వామ్య పార్టీలు మనస్ఫూర్తిగా సమైక్యంగా పనిచేయడంలేదు; ప్రతిపక్ష నాయకులు ఒక్కమాటమీద నిలబడలేదు, ఒక్కత్రాటిమీద నడవడంలేదు. అందువల్లనే బోఫోర్సునాటి పూపు, ఆంధ్రాబాబు వుప ఎన్నికనాటి వుత్సాహం ఈనాడు ప్రతిపక్షాలలో కనుపించడంలేదు. నిర్వీర్యత, నిస్తేజత, నిరుత్సాహత, ఆనైక్యతలతో ప్రతిపక్షాలు వెలవెల పోయాయి.

ఇక అధికారపక్షమైన కాంగ్రెస్ వుంటే ప్రతిపక్షాల బలహీనతను, ఆనైక్యతను వుపయోగించుకొని తాను బలపడలేకపోతున్నది. ప్రభుత్వంమీద తాను దెబ్బతీయబడిందిపోయి, తాను వారిదాడికి గురియవుతున్నది. ప్రతిపక్షాలు లేనేలేవే ఒక ఆరోపణ, ఒక ఆపవాదు గందరగోళం సృష్టించి అధికారపార్టీని ఆల్లరిపాలుజేసి మరుగుపడుతుంటే, కొత్తవాడికి తనకుతానుగా కాంగ్రెస్ ఆస్కారం కల్పిస్తున్నది. కాకాగా వివాదాస్పదమైన పబ్లిగాసపు యంత్రాల దిగుమతికి సంబంధించి లోక్‌సభ స్పీకర్ బంరాంజక్కర్ పాత్ర; పబ్లిక్ ఆకౌంట్స్ కమిటీ అధ్యక్షపదవి మరొకసారి అధికారపక్షాన్ని ఆప్రతిష్టపాల్జేశాయి. లోక్‌సభ స్పీకరు పదవి ఇప్పటివరకు ఇటువంటి ఆవినీతి ఆరోపణకు గురికాలేదు. కాని జక్కర్ దురదృష్టమేమో, ఆ యన ఆపవాదును దరించవలసివస్తున్నది. జక్కర్ రైతుపక్షపాతి; రైతుకు సహాయపడడంలో ఏమైనాచేస్తాడు. రైతుపట్ల ఆయనవున్న ఆ ప్రేమాభిమానాలను ఎవరో దురుద్దేశంతో దురినియోగం చేసుకొనివుంటే వుండవచ్చుగాని, జక్కర్‌ను అనుమానించడం ఆపచారమేఅవుతుందేమో! పబ్లిక్ ఆకౌంట్స్ కమిటీకి ప్రతిపక్ష నాయకుడ్ని అధ్యక్షుడ్ని చేయడం సాంప్రదాయం. కేంద్రంలోనేకాదు, రాష్ట్రాలలోకూడా ఏపిసి లకు ప్రతిపక్ష నాయకులే అధ్యక్షులు. ఏ దిన్నపదవికి పచ్చకొక్కాలువారుతప్ప పనికిరాని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఆకౌంట్స్ కమిటీ అధ్యక్షుడుగా కాంగ్రెస్ శాసనసభ్యుడే నియుక్తుడైనారు. ఎకిఎం కాంగ్రేసేతరపార్టీయేకావచ్చు; అధ్యక్షత ఆ పార్టీ నాయకునికివ్వడం చెప్పుకోల్‌గా ఆశ్లేషణీయం కాకపోవచ్చు. కాని అంతరంచే బలమైన ప్రతిపక్షం మరొకటున్నపుడు ఆ పదవి దానికేయిచ్చి వివాదానికి ఆస్కారంలేకుండా చూసుకోవడం సంస్థ శ్రేయస్సుదృష్ట్యా ఆదరణీయంకాదా! ఈవిధంగా కాంగ్రెస్ నాయకత్వం నివారణీయమైన ఎన్నోవివాదాలను కోరితెచ్చుకొని ఆల్లరిపాలవుతున్నది. విప్లవాత్మకంగా అభివర్ణింపబడుతున్న పంచాయతీరాజ్యాంగ సవరణగాని, జవహర్ వుపాధిపథకంగాని, హరిజన గిరిజనాభివృద్ధి పర్యాలవారి వుద్యోగ రిజర్వేషన్ల పరిపూర్తి కార్యక్రమంకాని- ఈ ఆల్లరిముందు మాడిదలోపోసిన పన్నీరుచందమైపోతున్నాయి.

ప్రతిపక్షాల ఆనైక్యత, కాంగ్రెస్ పొరపాట్లు- ఈ విచిత్రమైన పరిస్థితిలో వుంది దేశం. ఎన్నికలు ఆరునెలలున్నాయి. ఇప్పటికైనా స్థిరమైన ప్రభుత్వాన్నిస్వతంత్రంగా కాంగ్రెస్ ఈ పరిస్థితిని తన కనుకూలం చేసుకోకపోతే వ్యవహరించలేకపోతే దేశానికేమిలాభం!

జమీన్‌రైతు

19-6-1989
25 పేజీలు ఆడా

నెల్లూరుజిల్లా బోర్డుమీటింగు

జూన్ 16 వ తారీఖు స్పెషల్ మీటింగు. మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం జరిగింది.

స్పెషల్ మీటింగులో జిల్లాలోని ఆసన్నరోడ్లను బోర్డుకిందకు పరుపవలసిందని, 40 వేల రూపాయలు కావలసినందుకు నిమిత్తం రైట్సేసెస్సునుండి తీసుకోవలసిందని, తీర్మానించారు.

సాధారణ మీటింగు:- అత్తిపరపు వెంకట్రాసరెడ్డిగారు మూడు మీటింగులకు హాజరుకానందున, రెప్రోడు చేయమనిగూడా తీర్మానందున సభ్యత్వము తీసివేసిరి.

నెల్లూరుముచ్చట్లు
మెడికల్ స్టోర్
జిల్లాబోర్డువారు మెడికల్ స్టోర్ స్థాపించి రసాయనాలూ అన్ని ఆయుర్వేది ఆసవత్రులకు స్వల్పమైన మందులు సప్లయిచేయుటకు తలపెట్టుకోవడం అతి సంతోషకర్తమే!

దీన్ని ప్రభుత్వంలో పెట్టి లీడ్ తీసుకొని నడిపించాడు. కాని నెరవేరలేదు. యిపుడిది యీ బ్రెడిట్ కోరడంతో రెడ్డిగారికి దక్కింది.

కాని యీ స్టోరు జయప్రదంగా నెరవేరాలంటే అక్కడ నియమించే డాక్టరునుబట్టి వుంటుంది.

50 ఏళ్ల క్రితం, ఈ వారం

ఈ ప్రయత్నం విజయవంతం కావాలంటే పెద్దాయన్నిదీసి మాత్రలోని ఏ టూరు శ్రీనివాసాచార్యులనో, చక్రవర్తుల రామయ్యంగారినో డాక్టరుగా నియమించడం మంచిది.

దండాయుధపురం

నెల్లూరుజిల్లాకు చెందిన రా. సా. దండాయుధంపిళ్లైగారు కొన్నిరూపాయల ఖర్చుతో ధరకు కాని పెద్దధరకు యింటి నిర్మాణాన్ని ఆమ్మిన లాగా స్నానా దండాయుధపురమని పేరు పెట్టారు.

గొప్ప నాయకుడో, ఎక్కువ ధర్మ కార్యాలు చేసిన పుడు డో అయితే ఆపేరు పెట్టుకోవడానికి మేము సమ్మతిస్తాంగని, అత్యంత లాభాకు దూరమన్నమాటున్న మహాపురుషుల పేరు పెట్టుకోవడానికి మేం ఏమాత్రం సమ్మతించడం లేదు.

దానికి ఆపేరు తీసివేసి సింహపురి నాట్యకళావిదుడైన దివంగత దొర స్వామయ్యంగారి పేరు న పెట్టవలసిందిగా మా వేదాంతార్యాది దక్షిణిక్కు విజ్ఞప్తి చేసుకుంటున్నాం.

నా కర్జు

వారంరోజులక్రిందట ట్రంకురోడ్డులో రావూర్ ఆంగడిపక్కన తుముగోర మీద నిద్రించుడుంటగా ఎవ్వరో నా తర్పిపుని ఎట్టకర్పి అపహరించినాడు.

ఆచూకీ తీసియిచ్చినవారిని ఉచిత రీతిని బహుకరించగలను.

—ఇందర్గిగండి సుబ్బిమ్మాజ్ఞం.

మిత్ర పక్షాలా? శత్రు పక్షాలా?

రాష్ట్రంలో కాంగ్రేసేతర ప్రతిపక్షాలు మిత్రపక్షం పేర్లతో తమతమ కళ్ళకు గంతలుకట్టుకొని పల్టం గడుపుకొంటూ మనుగడ సాగిస్తున్నాయి. తమ ఆత్మ గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టి మరీ అధికారపార్టీ తాబేదార్లుగా, వారడుగులకు మడుగులొత్తేదిగా దిగజారాయి. ప్రజలలో తమపైగలనమ్మకాన్ని జాతీయ స్థాయిలో తమ ప్రతిష్టను పణంగాపెట్టి తెలిమి కావసాగిస్తున్నాడు. నిజమైన మిత్రులు ప్రక్కదారి పడుతున్నవారిని సరిదిద్దడానికి ప్రయత్నిస్తారు. కాని వీడు వారిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమర్థించడానికి సంకోచించడంలేదు. తమ ఆస్తిత్వాన్ని కోల్పోడానికి సిద్ధపడుతూ ప్రజలపాల్లను పట్టించుకోవడంలేదు. వీరి పెత్తికతే వీరి ఆవేశానకు కారణభూతం.

ఈ పార్టీలకు, వారి నాయకులకు



కరెంటులేని అంధకారం కనిపించదు. వీడులేక నాలిక పిడచగట్టుకుపోతున్నా గొంతులోదు వీరికి తెలియదు. మూతబడ్డ పరిశ్రమలు, బజారునబడ్డ కార్మికుల బ్రతుకులు, ఆర్థిక సంక్షోభంలో ప్రజల దీనావస్థ వీరికి ఆర్థంకాదు. బస్సు ర్తీలు, కరెంటు ర్తీలు పెంచినా, మా రెడ్డి యార్డులు మూతపడి రైతుల ఉత్పత్తులు కొనేదిక్కు లేకున్నా ఆడిగేనాదులేలేరు.

ఇలాంటి మిత్రపక్షాలు నీకానికి ప్రజలకు శత్రుపక్షాలే! ఈక్కడ పర్మిట్లు, రాష్ట్రం ఏమైనాపర్వాలేదు. అధికార పార్టీతో మనకేమైనా పరోక్ష రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుజేసినందుకు వీడు అంతోనా సాగించగలడు. తద్వారా వీరికి సామాజిక ప్రయోజనాలకన్నా రాజకీయ ప్రయోజనాలే మిన్న అని ప్రజలు భావిస్తున్నారు. రాబోకరలు ప్రజలు అసహ్యించుకోవడం తథ్యం.

—కారవ 10 వ పేజీలో

ఉత్తరక్రియలు

బంధువులయిన ఎనలేని ప్రేమ, పరోపకారి,

దువ్వూరు బలరామిరెడ్డిగారు

కొండూరు - వాకాడు మండలం

13-5-89 తేది స్వర్గస్థులైనారు
వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

31-5-89 బుధవారం శిలాప్రతిష్ఠ
1-6-89 గురువారం సపిండీకరణం, శుభస్వీకరణం

కొండూరులో మా స్వగృహమున జరుగును. కావున తెలుపడమైనది.

దువ్వూరు సునందనమ్మ - భార్య
దువ్వూరు సురేంద్రరెడ్డి - కుమారుడు
దువ్వూరు సరిత - కోడలు
పోచారెడ్డి శ్రీనివాసులురెడ్డి - బావమరిది

కుమార్తెలు
సౌందర్యమ్మ
సుదర్శనమ్మ
ఆయంటి

అల్లుళ్ళు
తాసకీరామిరెడ్డి
వేణుగోపాలరెడ్డి
రామగోపాలరెడ్డి

మనుమలు
గిరిధర్, ప్రదీప్, సురేష్, సతీష్

ఆటోనగర్‌కు పోవడానికి అంత కష్టపడుతున్నా రెందుకు?

నెల్లూరు టౌన్‌లోని లేఔట్లు, షిఫ్టింగ్ వర్క్‌షాపులను టౌన్ పొలిమేరలు దాటించేందుకు మునిసిపల్, పోలీసు అధికారులు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టారు. రెండు దశాబ్దాలుగా టౌన్‌లో వర్క్‌షాపులన్నింటికీ విముక్తి కలగాలని నిపుణులు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికి ఫలించాయి. కొన్ని వర్క్‌షాపులవారు కోర్టులో పెట్టిన ఇన్‌జంక్షన్ మొదలైన స్టేటస్ కో లేకుండాపోయాయి. అన్ని షాపులనూ ఆక్కడికి తరలించండి, అక్కడ మేమూవెర్లం అంటున్నారు యజమానులు.

టౌన్‌లో వర్క్‌షాపులకు కరెంటు కోత పెట్టినా ఒక్కరుకూడా కదలడంలేదు!

టౌన్‌లో లేఔట్లలో ఇళ్ళు కట్టుకున్నవారు, ఇళ్ళ స్థలాలు కొనుక్కున్నవారు ఇప్పటికి ఆటోనగర్‌కి వెళ్ళిపోతే, ఎవరినని వారికి వుంటిస్థలాలుకూడా అని అధికారులంటారు. అన్ని షాపులనూ ఆక్కడికి తరలించండి, ప్రతీ వర్క్ షాపునూ కాకిలేకుండా ఖచ్చితంగా తప్పనివరిష్కి ఎదురౌతుంది.

టౌన్ వదలిపోతే తమకు పనిపాటలు వుండవన్నారు చిన్నచిన్న వర్క్‌షాపుల వారు వాపను. అందుకే అన్ని అంగళ్ళు ఆటోనగర్‌కు వెళ్ళిపోతే, ఎవరినని వారికి వుంటిస్థలాలుకూడా అని అధికారులంటారు. అన్ని షాపులనూ ఆక్కడికి తరలించండి, అక్కడికి మేమూవెర్లం అంటున్నారు యజమానులు.

టౌన్‌లో లేఔట్లలో, రిపేరుపనులు చేసే వర్క్‌షాపులు దాదాపు వందవరకు వుంటాయి. వీరిలో ఇవ్వరు పాతిక, ముప్పయిమందికి మాత్రం కరెంట్ కట్ చేశారట. కరెంటు తీసేసినవారిని మాత్రం ఆటోనగర్‌కు వెళ్ళమంటున్నారట అధికారులు. ఇదేమి ఆన్యాయం! టౌన్‌లో కొన్నిషాపులు మాత్రం ఆటోనగర్‌కు తరలివెళ్తే, వారిదగ్గరకు పని యివ్వడానికి ఎవరువెళ్తారు? ఈ విషయంపట్ల కొందరికి వ్యాపారపరంగా సహజమైన పోరు అన్నది ప్రశ్న. అధికారులకు ఈ ఆలోచన వున్నవిస్తే - మూరు మీదుమళ్ళింది-తర్వాత వారిని పంపుకాము అన్నారట. ఈలోగా వీళ్ళు వ్యాపారం మీదనేయాలి! ఏ మేరకి ప్రతికాలి!

ఇంకొక ప్రక్క మునిసిపల్ కమిషనర్ ప్లాట్లు లేనివారికి కొన్నిచోట్ల గరువు ఇచ్చి కరెంటు ఇస్తామని చెప్తున్నారట. వర్క్‌షాపు యజమానులసంఘం, ఆగమేఘాల్ మీద అందరికీ ఇవ్వకుండా ఒకేసారి ఆటోనగర్‌కు తరలించండని కోరుతున్నది. వారిది న్యాయమైన కోర్కె. టౌన్‌లో వర్క్‌షాపులను తొలగించాలనుకున్నప్పుడు, ఒక్కటికూడా లేకుండా చేయాలి! కొందరిని వుంచి, కొందర్ని హింస పెట్టడే అది న్యాయమన్పించుకోదు. వర్క్‌షాపులంటే - పెద్ద వ్యాపారమేమీకాదు. ఏరోజు కారోజు పని చేసుకుని పూటగడుపుకునేవారే ఎక్కువ.

ఇటువంటి మధ్యతరగతి వ్యాపారులు 8 నెలంపాటు పనిపాట లేకుండా వుంటవలసివస్తే వారి సంపారాలేమికావాలి? ఆటోనగర్‌లో ప్లాట్లులేనివారికిమాత్రం 8 నెలలు గడువిస్తున్నామని చెప్తున్నారు అధికారులు. ఈ వాటనతో అందరూ ఏకీభవించరంలేరు. ఆటోనగర్ ప్రతిపాదన రావడానికి పది, పదిహేనేళ్ళు ముందు నుంచి షాపులున్న వారికిమాత్రం ఇప్పుడు అధికారికంగా ప్లాట్లు లేవట.

—కారవ 10 వ పేజీలో

కళ్యాణ మండపాల కరువు తీరడంలేదు!

నెల్లూరులోవున్న ఆసీకాలేక కారణంలో కళ్యాణ మండపాల కరువు ఒకటి. హైదరాబాదు, విజయవాడ వంటి నగరాలలో ఏ స్టార్ యిటి రంగువారికి ఆ స్థాయిలో వెలుస్తున్నే అవసరంలేకుండా కళ్యాణమండపాలు దొరుకుతుంటాయి. అలేమిటోగ్గీ, నెల్లూరులోకూడా ఇటు పెద్ద వారికి, ఇటు చిన్నవారికికూడా విస్తృతంగా చేసుకోను మంటపం దొరకని దౌర్భాగ్య పరిస్థితి నిర్మితమవున్నది. దీనికి, కస్తూరి దేవి, లాలాచెరువు, కిరణ్ థియేటర్లలో మనకుండే కళ్యాణమండపాలు, రోటరీ, లయన్స్ సంస్థలు, అన్నదానసమాజం వంటివి మూడు నాలుగుమాత్రమే మధ్యతరగతి వారికి వుపయోగపడుతున్నాయి.

మంచి ముహూర్తాలున్న సమయంలో ఒకేఒక్కరోజు వంద పెళ్ళిళ్ళకు పైగానే జరుగుతుంటాయి. అటువంటి సమయాల్లో పెళ్ళిళ్ళు చేసేవారు, చేయించుకునేవారు పడే ఇబ్బందులు అన్నిన్నీకావు.

వున్న మంటపాలలోకూడా టిటికిలో లభ్యతలేక్కడా అన్నిసౌకర్యాలులేవు. భోజనం పెట్టాలందేకూడా కాదే!

ఇటివలికాలంలో కాంగ్రెస్ భవనం ఒకటి కొత్తగా పెళ్ళిళ్ళకు ఉపయోగపడుతున్నది. నెల్లూరు టౌన్‌లో ఖనిపం మరొక వది కళ్యాణమంటపాలైనా అవసర మౌతాయి. జిల్లాలోని సంపన్నులు విద్యాసంస్థలు, వైద్యసంస్థలు వంటివాటి విషయంలో ఎటూ ముందుకు రావలందేదు. ఖనిసం. కళ్యాణమండపాలైనా కట్టించి తమపేరును సంపదను సార్థకం చేసుకోవచ్చు.

ఉపాధ్యాయులకు సాంస్కృతిక పోటీలు

జిల్లాపాఠ్యాయ సమాఖ్య గవ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని జిల్లాలోని ఉపాధ్యాయులకు 18 రోజు టౌన్‌హాల్‌లో సాంస్కృతిక పర్తిదర్శన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా పెన్నాపైన సభకు రాష్ట్ర యు. టి. ఎఫ్. గౌ కార్యదర్శి శ్రీ వి. కాంసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించాడు. జిల్లాలోని ఉపాధ్యాయులు

సింహపురి

ప్రాసిద్ధాన్ని వెలికితీసి అభివృద్ధిపరచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో గెల్చిందినవారికి జూన్ 23 తేది నుండి జరుగనున్న రాష్ట్ర మహాసభల వేదికపై ప్రతిదర్శనను ఇవ్వేందుకు అర్హత కల్పుతుందని అన్నాడు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వి. ఇది. కళాకారి రిటైర్డ్ లెక్చరర్ శ్రీ ఐ. కామేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించడం చాలా గొప్పవిషయమని శ్లాఘించాడు. అనంతరం ఉపాధ్యాయులకు పాటలు, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, నాటికలలో పోటీలు జరిగాయి. ఈ పోటీ ప్రదర్శనలో సుమారు 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

—కారవ 8 వ పేజీలో

తప్పు చేయకపోవడమే జనార్దనరెడ్డి తప్పా?

పినిసి అధ్యక్షుడు శ్రీ ఎం. జనార్దన రెడ్డిని తొలగించడమన్న విషయం కాంగ్రెస్ వారంలో గాయపడ్డవన్న ఆవేదన, రగల్కొండవన్న ఆగ్రహాలాలు, పెల్లుబికివున్న నిరసన ల్యాం 17వేది పాయంత్రం పినిసి మీటింగ్ జరగాలని శ్రీ వి. హనుమంతరావు సమక్షంలో ఒక తీర్మానం వలి వెలువర్యాయి. 21, 22 తేదులలో హైదరాబాదులో జరగవున్న పినిసి సమావేశానికి ఇన సమీకరణలకోసం ఆయన నెల్లూరు వర్యారు. పినిసి అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ఇంకొరాజధానిలో మహా వేశం విర్వాలుచేశారు. అయితే జనార్దన రెడ్డికి జరిగిన అన్యాయం, ఆయనపట్ల క్రోధంతో రగులుతున్న కార్యకర్తలు, నాయకులకు తమకార వెళ్ళకుండా వేదికగా ఆ సమావేశం ఉపయోగపరంది.

ప్రారంభంలోనే శ్రీ అవం సంజీవరెడ్డి శీఘ్రమైన స్వరంతో జనార్దనరెడ్డి పేరు నేరంచేశారని పదవినుంచి తొలగించారో ప్రజలకు సమాధానం చెప్పవలసివుందని అన్నారు. జనార్దనరెడ్డి అందర్నీ ప్రతిను లాడి పార్టీ కార్యక్రమాలలో హృదయ పూర్వక సహకారం అందుకున్నారు; ఇప్పుడు సమాచారమిస్తానని పత్రికా ప్రకటనలేసి కళ్ళలో కారంకొట్టడం వస్తుంది అన్నారాయన.

నాలుగేళ్ళుగా ముక్కల్లో శ్రీ నువ్వుం వెంకటరత్నంనాయుడు కూలంతో పొరిది వల్లు చూస్తూనారు. వీరి అనేది జనార్దన రెడ్డి అవర్తం అయితే మేమందరం వీరి మాటవరనానికి పెల్లరుతాం; తప్పుచేయక పోవడమే ఆయన తప్పయితే మేమూ తప్పులుచేయడం నేర్చుకుంటాం; పార్టీపట్ల రాజీలేగాంధీ ద్రోహులేవ్యరు మేము మాత్రం దాన్ని పట్టుకుని ఈగురాలవలె పిన అగర్యంలేదు.తమాట ప్రధానికి చెప్పండి అన్నారాయన.

గూడూరు, యర్లగిరి గోపాలకృష్ణ ఉద్రేకం ఆపుకోలేక తిగిపోయారు. రిల్లీ వ్యక్తపైక నిరసనవంతడిని రిల్లీ పాయ లను నివేదించాని హనుమంతరావు కోరారు. డిసిసి అధ్యక్షుడు శ్రీ కె. సుబ్బారెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేయడంలో తటపటాయించడంతో సభలో కొంత అలజడి రేగింది. ఆ తరువాత అయనా జనార్దనరెడ్డి తొలగింపు అన్యా

హనుమంతరావుసమక్షంలో పెల్లుబికిన కాంగ్రెస్ వాదుల క్రోధావేశాలు

రాళ్ళు పగులగొట్టి రిబ్బన్లు కత్తిరించిన తెలుగు పొగరు!

అన్నిట్లోకి వర్ణమాధురమైన వ్యసనం రాజకీయం; ఆరాజకీయాలోని వారిమిదరి తయంగరమైన వ్యసనం రాళ్ళమీద్ర పేమ. పునాదిరాళ్ళు, శంకుస్థాపన పంకాలంటి ఎంతి రాజకీయవాది అయినా, ఎంతెర దూరం రమ్మని పిల్చినా పదుగపదుగున వచ్చేస్తారు. ఒక్కొక్కప్పుడు ఈ రాళ్ల పిల్చి మరీ వికటించి వెర్రితలలు వేస్తుంటుంది. ఆ మైకంలో మంచిచెడుం విరక్షణ కూడా వుండదు.

ఈతరహాలో వర్గికోపించిన రాళ్ళు వెబ్బికి నెల్లూరుమండలం గ్రామాలలో రామకృష్ణరిగిన హ్యారంభోత్సవ కార్యక్రమాలు చక్కటి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. వెబ్బపాళెంలో ఒక ఎలిమెంటరీ స్కూలు, తొలుకుమాలలో ఒక మ్యూనిసిపాలు రాలా నెలలిక్కిరం కట్టాడు. పిదని హ్యారంభించడానికి రమ్మని ఆ గ్రామాల సర్పంచ్‌లు తివ్రిన ఫోన్లనాది తెలుగు పిదులను పిల్చారట. ఎమ్మెల్యే గారికి ఆహ్వానమందజేశారట. అయితే సర్పంచ్‌లు కాంగ్రెసీయులుకావటంతో వారు వెబ్బలుమని రాలేదట. పైగా వీరినుంచరినీ తెలుగుదీక్షం స్వీకరించమని వత్తిడి చేశారట. రెండు రిబ్బనులను కత్తిరించిన భాగ్యానికి తెలుగు దేశంపార్టీలో చేరేంతటి దౌర్భాగ్యం తమకు పట్టలేదని వాడు వెనక్కు వచ్చేశారట.

ఆ తర్వాత సర్పంచ్‌లందరూ కలిసి మండల ఉపాధ్యక్షుడు శ్రీ గ్రిద్దలూరు రామకృష్ణారెడ్డిచేత రిబ్బన్లు కత్తించే

జిల్లావార్తలు

పుష్కారాన్ని ఆరిపించేశారు. ఈ సభలకు మాజీ ఎమెల్సీ శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. తమమాట కాదని కార్యక్రమాలు ఆరిపించినందుకు తెలుగుదేశీయులు మండిపడి- మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డిచేత వాటికి పునఃప్రారంభోత్సవ మహత్కార్యం ఆరిపించారు. పనిలోపనిగా ముఖ్యాలపాడు గ్రామంలో మూడేళ్ళక్రిందట పూర్తయి, జాపురాలు చేస్తున్న ఒక ఇళ్ళకాలనీని ఈ రిబ్బను కత్తిరింపుల ఘనితాతో ర్చేర్చారు. తిప్పగుంటపాళెం ఎస్. పి., ఎస్. టి. కాలనీలనూ దానితో కల్పారు.

పాపం మాత్రిగారికేమితెలుసు- రాళ్ళు వేయకానికి పిలిస్తే రాను బొమ్మనలేదు కదా! వచ్చి, స్థానిక దేశంవాదులు కట్టిన ప్రతిబింబనూ కత్తిరించి వెళ్లారు. ఆంధ్ర వరకు ఆగినే పోనీలే. ఏదో రాళ్ళు పీరపేరుకోసం రాపత్రయపడ్డారని సరిపెట్టుకోవచ్చు. కాని, స్థానిక దేశం ప్రజుద్దరుడు రమ రాళ్ళు వేసుకోవడంకోసం, పాత పార్టంభోత్సవ ఫలకాలను పగులగొట్టించారట. ఈ దుర్మార్గపు పనిని ఆ కాలనీం వాసులు నివారించబోతే అధికార దర్పం చూపి బెదరించారట.

మంత్రిగారికి రాళ్ళపై పేరు చూసుకోవాలనే తపనవుంటే మమ్మల్నడిగితే ఇంది కొకరాయి, పిధికొక శిలాఫలకం కట్టించి పెడ్తాముకాని, మా రాళ్ళను పగలగొట్టించడానికి మీరెవరు అని ప్రశ్నిస్తున్నారు. ఇరవై ఇద్దరు గ్రామ సర్పంచ్‌లు!

తెలుగుదేశం పర్తిపుత్వంలో సభ్యత, సంప్రదాయాలు కోరమంటే, గొంగట్లో వెంట్రుకలు వెరరిడమే! ఇప్పటంతా వారడింది కటగానే వుంది. ఏ అటకైనా రేపటి ఎన్నికలలో మునిగింపచ్చాల్సింది వ్యాలు. అరోపెంతో దూరంలేదు.

మిత్రిమండలి వార్షికోత్సవం

గూడూరు మండలంలోని వెన్నూరు గ్రామంలో మిత్రమండలి గుడుకులం విద్యార్థులు 10 వేది సప్తమ వార్షికోత్సవాన్ని మవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వెన్నూరు జి వ్రి. పం పైస్కూలు హెడ్మాస్టరు శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ పి. వరదరాజులు ముఖ్యఅతిథి.

గుడుపటం పాతళాంవారు నిర్వహించిన పోటీలలో గెల్చొందిన విద్యార్థులకు ఇండియా ఓవర్‌సీస్ బ్యాంకు మేనేజర్ శ్రీ సి హెచ్. కాస్కూరెడ్డి బహుమతి ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో గెల్చొందిన విద్యార్థులకు శ్రీ చల్లా సుబ్బారాయుడు బహుమతులు పంచారు.

చొరడిపోలలో కర్తీచక్కెర

సూళూరుపేటలోని తొరదుకాలాలలో గత రెండు నెలలుగా కార్డు బోర్డులకు కర్తీచక్కెరను పంపిణీ చేస్తున్నారట. బాదిదరగుల్లో ఇసుకమాదిరివున్నచక్కెరను వినియోగదారులకు ఇస్తున్నారు. ఆ చక్కెరనుచూచి కొంతమందికొవడంతూడా మానేశారు. పరిశీలించండి విధిశ

—కారవ 10వ పేజీలో

పొలం అమ్మబడును

నెల్లూరుకు సమీపం కృష్ణపట్టణం-వావిలేటిపాడు వద్ద ముత్తుకూరు రోడ్డులో మూడు 10 యకరములు, 8 కర్రల పండే మంచి మాగాణి పొలము పిల్లరు పాయింట్లు కూడా ఉన్నవి అమ్మబడును.

— వివరములకు —

సయ్యద్ నిజాముద్దీన్

వావిలేటిపాడు గ్రామం, నెల్లూరు రూరల్ మండలం.

మ్యారేజి పత్రికలకు ముద్రాను పోవడమెందుకు?
మీ చెంతనే మేమున్నామిప్పుడు!
మద్రాసు షోరూంల డిజైన్ మైమరపించే
అధునాతన రకాల షర్టింగులు, సూటింగులకు

విమల్ శిల్క్ హౌస్
కావూరీధి * నెల్లూరు-1
ఓనర్స్: రేమాండ్స్ · విమల్ · దిగ్‌జాం · గ్వాలియర్

శ్రీ వెంకటేశ్వర యాత్రాస్పెషల్ సర్వీసు
21/86, బాలాజినగర్, నెల్లూరు-3.

సంపూర్ణ ఉత్తరభారతదేశ యాత్రలు

రైలుప్రయాణం - 35 రోజులు 7-6-89 తేది నెల్లూరు నుండి త్రిపైరు స్లీపర్ క్యారేజి బయలుదేరును.

పూరీ, కలకత్తా, గయ, కాశీ, హరిద్వార్, బదరీ, కేదార్, రిల్లీ, మధుర, ఆగ్రా, లోనాయి మొ॥ పుణ్యక్షేత్రములు దర్శించబడి కొద్దిసీట్లు మాత్రమే వున్నవి.

— వివరములకు —

ఎన్. వి. బాలసుబ్రహ్మణ్యం
C/o శ్రీ పాండురంగ అన్నదాన సమాజం
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-3.

వడగాలికి జవాబు

యూని-కూల్
ఎయిర్ కూలర్



UNI-KOOL

•OLEFIN POLYMER BODY
IO Years Guarantee.
•AUE motor -1Year Guarantee.

Authorised dealers :

* Babu Electronics, Trunk Road, Nellore. Ph. 4212
* Happy Home, Trunk Road, Nellore. Ph. 3534
* Sridevi Agencies, Near Corporation Bank, Trunk Road, Nellore, Phone: 5994.
* Shahensa Electronics, Near Radha Theater, Subedar pet Road. Nellore, Phone: 5189 pp.
* Rama Electrocials, G. T. Road, Kavali Ph. 442.
* M/s Some Thing Special Pinakini Super Market Nellore. Ph: 7405

జీవహార్ భారతి-కావలి

(స్వయం ప్రతిపత్తి కళాశాల)

వేసవి సెలవుల అనంతరం 1989-90 విద్యా సంవత్సరాన్ని 1-7-1989 తేదీ నుండి కళాశాల తెరువబడుతుంది. క్రింద వివరించిన కోర్సులలో విద్యాలోపక అవుతుంది.

ఇంటర్మీడియెట్ :

1. తెలుగు, ఇంగ్లీషు మీడియమ్‌లలో సైన్సు గ్రూపులు. తెలుగు మీడియంలో ఆర్ట్స్, కామర్సు గ్రూపులలో చేరవ అవుతుంది.
2. ఓపెన్ కోర్సులు : ఎ. ఎకౌంటింగ్, బి. కేటిబో అండ్ టి. వి.-ఇంగ్లీషు మీడియమ్.

డిగ్రీ కోర్సులు :

ఎ. ఆనర్స్ (కామన్ కోర్ సిలబస్‌తో) B A., B. Com., B. Sc., కోర్సులు వివిధ గ్రూపులతో (తెలుగు మీడియమ్) గ్రూపు వివరాలు ప్రాస్పెక్టస్‌లో చూడవచ్చును.

స్పెషల్ కోర్సులు :

ఆనర్స్ ఇంగ్లీషు, తెలుగు చేరడానికోసం కేటాయించబడిన పని గంటలలో 12 గంటలు తగ్గించి ఆ కాలాన్ని ఈ స్పెషల్ కోర్సులలో ప్రవేశ పెట్టబడిన కొత్త సబ్జక్టుల బోధనకు వినియోగించడం జరుగుతుంది.

B. A. (Special)

1. Economics. History, Politics (Telugu Medium)
2. Economics, Accounts, Statistics, (English Medium)
3. Telugu, History, Politics. (Telugu Medium)

B. Sc. (Special)

1. Mathematics, Physics, Chemistry, (Telugu Medium)
2. Mathematics, Physics, Electronics, (Telugu Medium)
3. Chemistry, Botany, Zoology, (Telugu Medium)
4. Mathematics, Statistics, Computer-Science. (Telugu Medium)

B. Com. (Special)

English Medium,

B. B. M. Business Management (English Medium)

సూచన :-

1. ఇంగ్లీషు మీడియమ్‌లో బోధించే కోర్సులకు లోకల్, నాన్ లోకల్ నిబంధన వర్తించదు.
2. ఏ గ్రూపులో రైనా ప్రభుత్వ నిబంధనం ప్రకారం తగినంత మంది విద్యార్థులు లేకపోతే ఆ గ్రూపు రద్దుచేయడం జరుగుతుంది
3. ఇంటర్మీడియట్ తగ్గింపబడిన ఆనర్స్ స్పెషల్ కోర్సులకుగాని విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు

M. A. Telugu

యూనివర్సిటీవారి అనుమతి లభిస్తేనే ఈ కోర్సులు ప్రారంభించడం జరుగుతుంది. దరఖాస్తు ఫారాలు కళాశాల ఆఫీసులో 25-6-89 నుండి పొందవచ్చును.

విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతులుంటాయి

ఇతర వివరాలకు ప్రిన్సిపాలుగారిని సంప్రదించవచ్చును.

ప్రిన్సిపాల్

నెల్లూరు నుడుచుట్లు

వినోదకుడు

రామనారాయణ రెడ్డి

రోడ్లమంత్రి శ్రీ అవం రామనారాయణ రెడ్డి 22 తేదీ ఉదయం నెల్లూరు వస్తున్నాడు. ఆరోజు రాత్రి నెల్లూరులో 'తడాకా' సంపాదకులు శ్రీ ఎ. వి. రమణయ్య కార్యక్రమంనిర్వహించారు

సర్వోదయ ప్రిన్సిపల్ పై విద్యార్థుల దాడి

సర్వోదయ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వి. మాధవరావుపైన ఆ కాలేజికిచెందిన విద్యార్థులు 18 తేదీ ఉదయం దాడిచేసి, నానా బీభత్సం సృష్టించారు. స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ప్రిన్సిపల్‌కు, విద్యార్థులకు మధ్య కొంతకాలంనుంచి వివాదం నడుస్తున్నది. కాలేజి అటెండెన్స్ లేని వారికి స్కాలర్‌షిప్ ఇవ్వరాదని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించడమే. కాని కొలమందికి ఆదెందెమ్మలేదు. తమకు స్కాలర్‌షిప్‌లివ్వాలని పట్టుబట్టారట. అది ఫలింపకపోవడంతో 18తేదీఉదయం ప్రిన్సిపల్ గదిపై దాడిచేసి బెదిరింపులకుదిగి, కుర్చీలు, బెంచీలు విరగ్గొట్టి, విధ్వంసం సృష్టించారు. ఈదాడిలో ప్రిన్సిపల్‌పై కూడా దౌర్జన్యానికి పాల్పడ్డట్లున్నాయి; ఆయనకు దెబ్బలేమీ తగలలేదుకాని లొక్కా దినిగి పోయింది

కాలేజీలో స్కాలర్‌షిప్‌లు కొందరు విద్యార్థులపాలిట కల్పవృక్షాలుగా తయారైనాయి. కాలేజికిరారు; రదువంటే లెక్కలేదు; పాలిటెక్నిక్, ఇంటర్మీడియెట్, సంస్కృత కాలేజీ... ఇట్లా వీళ్ళతరంది విద్యార్థులుగానే రిజిస్టరులో కొనసాగుతూ స్కాలర్‌షిప్‌లు లోంచేయడం అలవాటై పోయింది. ప్రభుత్వం సమర్థంతో దేవవ్రత పథకాలు రూపిదగుగా దుర్వినియోగం కావడం శోచనీయం. విద్యార్థుల బెదిరింపుకు లొంగకుండా నిలబడినందుకు మాధవరావును అభినందిస్తున్నాము.

యల్లసిరికి బెయిల్ నిరాకరణ

నెల్లూరు అంటహత్యం కేసులో 18 తేది సాయంత్రం అరెస్టయిన యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, దేవూరు విజయమోహన రెడ్డి లిద్దరునీ 19 తేది ఉదయం కోట మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ వారిద్దరుకి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించి 16 రోజులు రిమాండుకు ఆదేశించారు. ఈ రోజు (19 తేది) సాయంత్రం ఇద్దరినీ జిల్లా జైలుకు తరలించారు. మేజిస్ట్రేట్‌తీర్పుపై అడిషనల్ జిల్లాజడ్జికి దరఖాస్తుచేస్తున్నారట

పిరికిరిపోపాలు మరొక పది పదిహేను మంది ముద్దాయిల వరకు పోలీసులు కస్టడిలోకి తీసుకున్నట్లున్నారు. అయితే వారి వివరాలేవీ ఇంకా కోర్టుకు హాజరుపరచలేదు. యల్లసిరి శ్రీనివాసులురెడ్డి ప్రత్యక్షంగా నేరవిధానాలు ఇంకా అరెస్టుచేసినట్లులేదు.

ఎ సి బి వలలో ఎక్సైజ్ చేప

ఠాకారు ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టరు వి. జనార్దనరావు ఎ సి బి వలలో చిక్కుకున్నారు. దుగరాజపట్నం గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ రమణయ్య ఆయనకు 6 వేల రూపాయల లంచం ఇస్తున్న సమయంలో ఎ సి బి అధికారులు రాడిచేసి పట్టుకున్నారట.

జనార్దనరావు ఠాకారు ప్రాంతంలో కాంగ్రెస్ రాడికైన గీత కార్మికసంఘం నాయకులను బాధాయాతనలు పెట్టేవారట. కడుపుమండి ఆయన అవినీతి అవ్యాయాలను ఇట్లా భరతం పట్టివున్నాడు.

అన్నా రెడ్డిపాళెంలో మళ్ళీ ఘర్షణ

ఉదయగిరి మండలం అన్నారెడ్డి పాళెంలో మళ్ళీ ఘర్షణలు జరిగాయి.

14 తేది రాత్రి కొందరు హరిజనులు గార్లపెంలోని రైతులతో వాగ్వివాదం పెట్టుకున్నారట. ఆలాగే వళ్ళు తెలియని స్థితిలో గార్లపెంలోకి ప్రవేశించి, ఇష్టవచ్చినట్లు మాట్లాడడంతో రైతులు వారిని పట్టుకొని క్రింగరవన్నారట. ఈ సంఘటనలో ఇద్దరు హరిజనులకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి.

మదుసదిరోజుతెల్లవారుజామున ప్రతీకారకర్తగా నాగిరెడ్డి అనేరైతును తుంటియట దారికాచి, హరిజనులు బరిసెలతో, కత్తులతో పొడిచారట. అరవిరి కడుపులో కత్తిపోట్లు తగలడంతోపాటు, రెండుచేతులు కూడా పోయాయట.

ఈ సంఘటనతో గ్రామంలో ఉద్రిక్తత పెరిగిపోయినట్లుంది. ఇరువర్గాలవారు క్రోధావేశాలతో రంపర్లారట; రాళ్ళురువ్వుకున్నారట; మొత్తం గ్రామమే యుద్ధభూమిగా మారిపోయిందట. రైతులు హరిజనులతో పీకులాడేరని కొందరు వ్యవసాయ కూలీలు రైతుల ఇళ్ళలోదూరి దొరికిన వస్తువులన్నా ధ్వంసంచేశారట; కొన్ని వస్తువులు అపహరించారట. ఇంకొకప్రక్క కొందరు రైతులు వేడుగా హరిజనవాడమీద దాడిచేసి ఇద్దరు హరిజనులను రక్తంతో, బరిసెలతో పొడిచారట.

మొత్తంమీద అన్నారెడ్డిపాళెం ఆదర్శగ్రామమయమైపోయింది. దాదాపు సంవత్సరం నుంచి గ్రామంలో శాంతిలేదు; ఎవరికీ కంటినిండా కునుకులేదు. హరిజనులు, హరిజనేతరులుగా గ్రామం రెండుగా చీలిపోయింది. పల్లపగలుజూడా పీకుల్లో తిరగడానికి సాహసించలేకపోతున్నాడు. రెండు పక్షాలకూ రాజకీయ పార్టీలు లేరాయి. పరిస్థితిని సర్దుబాటుచేయాలని మంత్రిగా ఆశీర్వాదాలు రెవెన్యూగారుస్తున్నాయి. పోలీసులూ ఏమీ చేయలేకపోతున్నారు. రెండుపక్షాలూ కామీనకేసు పెట్టారు కాని అది స్పర్శం ఆరంభానికి అయినంత కూడా ఉపకరించలేదు.

పరిస్థితి చూస్తుంటే ఈ వర్షాకాలం, ఆ తరువాత కూడా రాజకీయ కారణాలతో రగులుతూనే వుండేట్లు న్నాయి. రెండువర్గాలకూ లేనిపోని రాజకీయ నాయకులు విలాసవ్యయంతో వ్యవహరించి ఇరుపక్షాలవారిని కాంతవరచి, సమస్యను సామరస్యంగా పరిష్కరించకుండా అన్నారెడ్డిపాళెం మరొక కారంచేడుఅయ్యే ప్రమాదముంది. ఎన్. పి., కలెక్టరువంటి వున్నతాధికారులైనా తోచ్యం చేసుకుని గ్రామంలో శాంతిని నెలకొల్పగలిగితే బాగుంటుంది.

మరణం

కోవూరుతాలూకా వెంకటాచల్లిలో పూర్వం రెండవ పెద్దరైతు కుటుంబంగా వుండిన వింతలవల్లి వేమారెడ్డి ధర్మపత్ని, మాజీ పర్‌మెంట్ వెంకటసుబ్బారెడ్డి తల్లి శ్రీమతి సరసమ్మ మద్రాసులో కాలధర్మం చెందింది. ఆమెకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె.

ఆమె కుటుంబానికి మా సానుభూతి.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	12.00 అ.
నెల్లూరు రెడ్డివ	11.80 అ.

★

పెండింగ్లు

రెండవ చూపు ఇంటరే అట్లా పెట్టినా మనకి ప్రతిరూపకుడొకడు విదూషకుడు దిగకపోడు. నిశ్చల రాజకీయాలు; అంగీకారం లేని ఆనందాలు కుమరతము; ఇంటిమీద పేటమంతం పున్నాయనీ, ఇదయిని మాజీ కాంగ్రెసాసనమ్మయ్యం.శ్రీ పి రెడ్డి రామయ్య కుమారుడు, వ్యాయాత్ర వల్ల భిద్రుడు రెండంతాలు గుసినవాడు. శ్రీ శౌక్కు వింయ్య కుమార్తె. హోమియో వైద్య పల్లవభిద్రుడైన డాక్టర్ సుధాకిరి ఎం.బి.ఎస్. వివాహం 7 తేది వి. ఆర్. హైస్కూల్లో జరిగింది.

* * *

పరం విద్యాంశ నిలయమైన గుర్రంతారి అవధరుడు; కవి, జనాభ్రగంథకర్త,న్యాయవాది, పొన్నమూరి కీర్తిశేషులు శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి కుమార్తె;కవి, కవిపతి ఇంజినీరింగ్ కాలేజి ప్రొఫెసరు శ్రీగుర్రం కానుమూరి పోరసి; కాకినాడ ఎ. ఎన్. ప్రభుత్వ శ్రీం కళాశాల లెక్చరర్ నుపర్వం ఎం.ఏ.,ఎం. ఫిల్, పిహెచ్. డి. వదువు.

ముద్రాసు అన్నానగర్‌వాసి శ్రీ గూర హనుమయ్య కుమారుడు, తిరుచ్చి 'బెల్' మేనేజర్ రామకృష్ణ బి. టెక్., ఎం.బి.ఎ. వదురు.

పిరి వరిణయం 17 తేది తిరుపతూరులో జరిగింది.

* * *

చెన్నారాయనిపాళెంవాసి, పేరున్న హైకోర్టు న్యాయవాది శ్రీ ఎం. వి. రమణారెడ్డి అవ్వ స్వర్గీయ శేషాద్రిరెడ్డి కుమార్తె సునంద; మిట్టపాళెం, శ్రీ దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి కుమారుడు యుగంధర్ రెడ్డి వివాహం 10 తేది రాత్రి చెల్లూరు టి. టి. డి.లో జరిగింది.

* * *

కావలివాసి, హైద్రాబాదు- చూపి అరి పృథ్వి బ్యాంకి పున్నతాధికారి; కాంగ్రెస్ రాజకీయాంలో అవరికారికంగా పుల్నా హంగా తండూర్చే ఖద్దరుధారి, స్నేహశీ శ్రీ పి. రంగయ్య తనయ అనూరాధ; చెల్లూరు- శ్రీ నాయుడు పుల్లయ్యనాయుడు కుమారుడు లక్ష్మీకుమార్ బి. ఇ. పరిణయం 10 తేది హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగింది.

* * *

పత్రికారంగంలోను, సర్వప్రియులైన ఉదుటూరి పేట మురం ప్రజావరిషత్ అధ్యక్షులు శ్రీ జెజవాడ రామరంద్రారెడ్డి తనయుడు సురేష్; పాటూడు- శ్రీ పొన్న పోలు మద్దుకృష్ణారెడ్డి తనయ రమ కళ్యాణం 11 తేది చెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

* * *

దేశ విద్యావిటంలో కావలికి ఒక సము

సర్వీస్-సర్వీస్-సర్వీస్

VCR, VCP, CTV
కంప్యూటర్లు మరియు
స్టీరియోలు

ఎలక్ట్రానిక్స్ & ఎలక్ట్రానిక్స్
C.S.D. కాంప్లెక్స్, VRC సెంటర్
ఫోన్: 7959

నాయుడు కుమార్తె మంజుల; అర్జెపూడి. కే. వి. సుబ్బారావు మనిమరాలయ్య కుమారుడు కళాధర్ వివాహం 14 తేది వెంకటగిరి వెంకటేశ్వర కళ్యాణమంటపంలో జరిగింది.

* * *

శ్రీ దొడ్ల వరత్‌కుమార్‌రెడ్డి తనయ, ఆంధ్ర బుచ్చిరెడ్డిపాళెం- శ్రీ దొడ్ల పాపు రంగారెడ్డి మనుమరాలు ఉష; చెల్లూరు. శ్రీరంగేశ్వరాలు విద్యార్థి సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ కె. జగార్జవరెడ్డి కుమారుడు సుధాకర్ వివాహం 16 తేది శ్రీ కస్తూరి దేవి విద్యాలయంలో జరిగింది.

* * *

గూరూరు - శ్రీ ఆనరల్లి జనార్ధనరెడ్డి కుమారుడు సర్వోత్తమ్; అరవపాళెం-శ్రీ ఎల్. కాలకృష్ణారెడ్డి కుమార్తె, జ్యోతి వివాహం 18 తేది గూరూరు, దువ్వూరి నారాయణరెడ్డి కమ్యూనిటీ హాలులో జరిగింది.

* * *

పొద్దిర్రిపాడులు అంటే నెల్లూరులో ముందు నిలుచే మూంస్థానీయులు శ్రీ రుమ్మం రామప్రసాద్‌రెడ్డి సోదరి; అంటే స్వర్గీయ రుమ్మ ల వెంకటరామరెడ్డిగారి తనయ, ప్రతిమ (బి.ఎ.); కనిగిరి-శ్రీ జి. పిచ్చిరెడ్డి సోదరుడు, కీ. శే. గంగిరెడ్డి ఆయ్యపరెడ్డి పుత్రుడు అనంత చరణాథ రెడ్డి(ఎం.కాం.)వివాహం ఆమధ్య జరిగింది. ★

మారణ హోమం

(మొదటి పేజీ కొరవ)

ఈ వారంలో యల్లసిరి వర్గం ఏకీభవించలేదు. రాత్రి10గంటల సమయంలో యల్లసిరి ఇంటిలో ఆయన అనుచరులు పది, పదిహేనుమంది రూర్చుని మాట్లాడుకుంటున్నప్పుడు హఠాత్తుగా కాంగ్రెస్ వాడు దాడిచేశారని; ఇంటిపై రాళ్ళుదుప్పి, అద్దాలు, పూంతొట్లు పగులగొట్టి నానా బీభత్సం సృష్టించారని; యల్లసిరి, విజయ మోహనరెడ్డి లిదువురూ ఒక గదిలోకి పారిపోయి తలుపులువిగించున్నారని; ఈలోగా తమ అనుచరులందరూ గుమికూడడంతో ఖద్దరిమధ్య ఇంటి ముందు, వెనుక కూడా మర్డ ఇరిగిందని; రెండు గంటలకుపైగా జరిగిన ఈ మర్డ ణ లో తమవారిలోనూ 8 మంది గాయపడ్డారని వాడు చెప్పున్నాడు. ఈ రెండు వాదాలలో దేనిని విశ్వసించరమన్నది పోలీసుల దర్యాప్తు పూర్తయితే కాని తెలియదు. హత్యకార్ర తెలియగానే ఎస్. పి. శ్రీ గౌతమ్‌కుమార్, ర కెక్టర్ శ్రీ కె. రాజు రెన్నూరు వెళ్ళివచ్చారు. 18 తేది వేకువసమయానికే పెద్దఎత్తున సాయుధ పోలీసులను తీసుకుని అడిషనల్ ఎస్. పి. శ్రీ మోహనరావు రెన్నూరుకు చేరుకున్నాడు. ఆ సాయంత్రానికే యల్లసిరి, విజయమోహనరెడ్డి లిదువురినీ అరస్టుచేశారు ఇప్పుడుగ్రామం ప్రశాంతంగావుంది. హత్యలశ్చాలను ఢంరేగించుటగా తీసుకెళ్ళి చనం చేయడానికుడా పోలీసులు అంగీకరించకపోవడంతో తిరిగి ఉత్రక్రియలు ఖరైత్రలేదు.

హత్యలు ఎవరుచేశాడు, ఎందుకు చేశాడు, ఎట్లా చేశాడు అన్న విషయం దర్యాప్తులో తేలవచ్చిన అంగాలే అనవసరమని, హత్యజరిగిన తీరు చూసిన ప్రత్యక్ష కొన్ని అనుమానాలు రగెత్తుతున్నాయి. యల్లసిరి వర్గీయుల వాదం ప్రకారం, ప్రత్యర్థులు తమ ఇంటిపైకి రాకిపడ్డ వీరరగ్గర అయిదారెందుకు వున్నాయి రావులు, గాయాలు ప్రత్యర్థుల పక్షమే ఎందుకు రక్తసిక్తంయాయి యల్లసిరి, విజయమోహనరెడ్డి లిదువురూ హత్యకు తోటే హత్యలు జరిగినపుడు ఆ యన్ను హంతకుడుగా పోలీసులు ఎందుకు ఆరుమా నించలేకపోయారు?

రనిపోయినవారిలో ఒకన్ని కాకపూడి లతో గూడూరు ప్రభుత్వ ఆస్ప త్రికి తీసుకెళ్ళినప్పుడు 'వన్ను యల్ల సిరి మెదట పొడిరాడు' అని చెప్పారట. అది నిజమా అరను ఆ విధంగా చెప్పినప్పుడు పర్యవేక్షనున్న పోలీసులు ఎవరు?

హతుడైన పంది వెంకటశేషయ్య శవం యల్లసిరి ఇంటికి దూరంగా, ఎవరో ఖాగ్రత్తగా పంచభెట్టినట్లు వుంచారట. మర్మ ణలో రనిపోయినంటే శవాన్ని మోసుకుని వెళ్ళి పంచభెట్టే అవకాశం, అవసరం ఎవరికి కల్గుతాయి?

గాయపడి, గూరూరు ప్రభుత్వ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్న ఒక ఖాదితున్ని పరామర్శిస్తే- తాను రోడ్లో పడిపోతున్నప్పుడు యల్లసిరి ఇంటినుంచి కొందరువచ్చి, ఇంట్లో కి లాక్కొనివెళ్ళి హింసారని స్పష్టంగా చెప్తున్నారు. అయితే తాము రోడ్లో పడివెళ్ళేటప్పుడు పెద్ద గొంతుతో యల్లసిరిని నిందిస్తూ వుండిన మాటమాత్రం నిజమని అంగీకరిస్తున్నాడు.

తన ఇంటిపై దాడిజరిగిందని యల్లసిరి చెప్తున్న వాదాన్ని చెన్నారు పోయినప్పుడు తెలుగుదేశం నాయకులే విశ్వసించరంలేదు. ఆయన ఇంటిలో ఒక వెంటిలేటర్ అద్దం మాత్రం పగిలివుంటద. కొన్ని రాళ్ళు రప్పలు ఇంటిముందు పడివున్నాయట.

17 తేది రాత్రి హత్యలు జరిగితే, 18 తేది సాయంత్రం వరకు యల్లసిరి వగైరాలంతా చెన్నూరులో తమ ఇంటిలోనే వున్నారు. నిజంగా తాము హత్యలు చేసి వుంటే ఎందుకు ఆక్కడే వుండిపోతామనేది వీరి వాదం.

పోలీసు ఆదికారులుచెపుతూ 18 తేదీ ఉదయం 8 గంటలకే చెన్నూరుకు చేరుకున్నారు. యల్లసిరి, వగైరాలతో మాట్లాడారు. కాని వారిని అరెస్టుచేయకుండా పాయంత్రంవరకు హైదరాబాదులోకి రోడ్డుకు అవ్వకుండా శ్రీ ఆదం విజేతాంతర్గత శ్రీ సుందర హనుమంతరావు ఖార్జదారీ రము కాదులో చిక్కుండారని గూరూరు స్టేషన్‌లోనుంచారట. అంటే, వారిని అక్రమ రేయడానికి పోలీసులకు రైర్యం లాలేదని అనుకోవాలా అన్నది కాంగ్రెస్ వాదుల ప్రశ్న. ఇంకొక గ్యాసులో ఇంకొకరు ఇటువంటి హత్యానేరంలో ఇరుక్కొనివుంటే నిందితులను అంత సమయం ఇంటిలోనే వుండలారా అని ఒకాంగ్రెసు నాయకుడు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పుడు చెన్నూరుగ్రామం ప్రశాంతంగావుంది. ఎస్. పి. గారు ఎటువంటి అంతరాయం సంభవించ అరగకుండా పెద్దఎత్తున పోలీసు బందోబస్తు చేశారు. గ్రామంలో యల్లసిరి వర్గీయులందరూ ఇళ్ళువదలి పారిపోయి వున్నారట శ్రీయుసైతం గూరూరు వచ్చేసివున్నారని తెలుస్తూంది.

మొత్తంమీద ఈ రెండుహత్యలు జిల్లాలో సంచలనం సృష్టించాయి. జిల్లా తెలుగుదేశం అధ్యక్షుని ఇంటిముంగిట కాంగ్రెస్ కార్యకర్తల హత్యలు జరగడం, అందులోను ఆ యనే స్వయంగా నిందితుడు కావడంతో పెద్దఎత్తున ఆందోళన, ఆసక్తిని రేపుతున్నాయి. మాజీ పిసిసి అధ్యక్షుడు శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి హైదరాబాదు నుండే ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ★

•• శ్రద్ధాంజలి

మా తండ్రి

గణేశం వెంకటశేషారెడ్డిగారు

